గురుకుల విద్యార్థులకు మంచి భవిష్యత్

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

రామాయంపేట, సెప్టెంబర్ 10: గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్‌లోని విద్యార్థులు ఉండే గదులు, పాఠశాల, మధ్యాహ్న భోజనం తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి ప్రత్యూష, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పద్మ, రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి, ఎంపీడీవో షాజులుద్దీన్, కౌన్సిలర్ దేమె యాదగిరి, పాతూరి రాజు, విద్యాసాగర్, గావు సురేందర్, దుబాషి సంజీవ్, పేరెంట్స్ కమిటీ పాల్గొన్నారు.

చేగుంటలో..

చేగుంట, సెప్టెంబర్ 10: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేగుంట ఎస్సీ బాలుర వసతి గృహం, వడియారంలోని బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. వసతి గృహంలోని రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొంకంటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై చైతన్యం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ సహకారంతో హైదరాబాద్ మహిళా అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నీరు పారిశుధ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మెప్మా పీడీ ఇందిర, ఉపవైద్యాధికారి నవీన్, ఏపీడీ సరస్వతి, భూగర్భ జల శాఖ అధికారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అలసత్వం వీడాలి

మెదక్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : జిల్లాలోని సీఎంఆర్ బియ్యం డెలివరీ విషయంలో మిల్లర్లు అలసత్వం వీడాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మిల్లర్ల యజమానులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని సీఎంఆర్ బియ్యం డెలివరీ ఆలస్యం చేస్తున్న మిల్లర్లతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్‌రెడ్డి, జిల్లా మేనేజర్ హరికృష్ణ, రా మిల్లర్స్ అధ్యక్షుడు వీరేశం, మిల్లర్లు పాల్గొన్నారు.

డిజిటల్ యాప్స్‌తో వ్యవసాయ రంగంలో విప్లవం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గోవింద్

మెదక్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : డిజిటల్ యాప్స్‌తో వ్యవసాయ రంగంలో విప్లవం సంతరించుకుంటుందని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వ్యవసాయ శాఖ కార్యాలయంలో డిజిటల్ యాప్, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ వ్యవసాయ కోర్సులను క్యాబి బయో ప్రొటెక్షన్ పోర్టల్, ప్లాంట్ వైస్ ప్లస్నా లెడ్జ్ బ్యాంక్, క్రాప్ స్ప్రేయర్ తదితర యాప్‌లకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు రాజ్ నారాయణ, సోమలింగారెడ్డి హర్షతో పాటు దేశి కోఆర్డినేటర్ శ్రీ అమరేశ్‌కుమార్, సెంటర్ ఫర్ అగ్రికల్చర్ అండ్ బయోసైన్స్ ఇంటర్నేషనల్ దక్షిణాసియా కోఆర్డినేటర్ మధు మంజరి పాల్గొన్నారు.

మెదక్ (నమస్తే తెలంగాణ) : చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు

నర్సాపూర్: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

వీరనారి ఐలమ్మ

- జిల్లాలో పలు సంఘాల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి
- చిత్రపటం వద్ద నివాళులర్పించిన అధికారులు, నాయకులు

తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ అని పలువురు వక్తలు కొనియాడారు. జిల్లాలో మంగళ వారం ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణకు చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు. కార్యక్రమాల్లో కలెక్టర్ రాహుల్‌రాజ్‌తో పాటు పలువురు అధికారులు, రజక సంఘంతో పాటు ప్రజాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొనారు.

- న్యూస్ నెట్‌వర్క్, మెదక్ జిల్లా, సెప్టెంబర్ 10

నిజాంపేట : నందిగామలో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి తదితరులు

రామాయంపేట : ఝాన్సిలింగాపూర్‌లో నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

శివ్వంపేట : గోమారంలో చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం సభ్యులు

రేగోడ్ : ఐలమ్మ వర్ధంతిలో పాల్గొన్న రజక సంఘం నాయకులు

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా జట్టుతో నాయకులు, ఉపాధ్యాయులు

వెల్దుర్తి, సెప్టెంబర్ 10 : సిరిసిల్లలో ఈ నెల 21 నుంచి జరగనున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎంపికలకు జిల్లాలోని ఉన్న వివిధ పాఠశాలల నుంచి 100మంది విద్యార్థులు హాజరయ్యారు. వారి ఆటతీరును పరిశీలించి 16 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పీసీసీ కార్యదర్శి రాజిరెడ్డి జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

దేవేందర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 : బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడడు దేవేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేయించి, సన్మానించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

ఆర్థికసాయం, నిత్యావసర సరుకులు అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట, సెప్టెంబర్ 10 : మండల పరిధిలోని వెంకృతండాకు చెందిన బానోత్‌కుమార్ అకస్మాతుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం రూ. 5వేల నగదుతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రంగీల ఆంజనేయులు, విఠల్, కోల రాజు ఉన్నారు.

దూసుకొచ్చిన మృత్యువు

- బైక్‌ను ఢీకొట్టిన లారీ
- తండ్రీకొడుకుల దుర్మరణం
- మృతుల కుటుంబంలో విషాదం

వెల్దుర్తి, సెప్టెంబర్ 10 : వేగంగా వెళ్తున్న లారీ ట్యాంకర్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న తండ్రీకొడుకులు మృతి చెందారు. ఈ ఘటన మాసాయిపేట మండల పరిధిలోని రామంతాపూర్ శివారులో మంగళవారం జరిగింది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాలు.. చిన్నశంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన తండ్రీకొడుకులు దొంతి బూదయ్య (65), దొంతి మల్లేశం (37) బైక్‌పై చేగుంట నుంచి తూప్రాన్ వెళ్తున్నారు. వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ ట్యాంకర్ బైక్‌ను ఢీకొనడంతో బూదయ్య, మల్లేశం లారీ ముందు టైర్ కింద పడ్డారు. ఇద్దరి నడుంపై నుండి లారీ టైర్ వెళ్లడంతో మల్లేశం అక్కడికక్కడే మృతి చెందాడు. బూదయ్యను చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా మృతి చెందాడు. మల్లేశం భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఎస్పీ.ఉదయ్‌కుమార్‌రెడ్డి

రామాయంపేట, సెప్టెంబర్ 10 : పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని సంగారెడ్డి ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి పోలీస్ ఫ్రెండ్లీ పోలీస్‌గా ఉండాలన్నారు.సమావేశంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, రామాయంపేట సీఐ వెంకటరాజగౌడ్, ఎస్సై బాలరాజు ఉన్నారు.

భవిత ద్వారా దివ్యాంగ విద్యార్థులకు వైద్య సౌకర్యాలు

రామాయంపేట, సెప్టెంబర్ 10 : భవిత కేంద్రం ద్వారా దివ్యాంగ విద్యార్థులకు వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జిల్లా కో ఆర్డినేటర్ సతీశ్ పేర్కొన్నారు. మంగళవారం మండల వనరుల కేంద్రం భవిత కార్యాలయం వద్ద దివ్యాంగ విద్యార్థులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవయవాలు లేని విద్యార్థులకు ప్రత్యేకంగా చికిత్సలు జరిపి వారికి కావాల్సిన పరికరాలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ నాగరాణి, సంతోశ్, వినోద, ప్రమీల పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 : పదో తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా నుంచి 30 మంది ఎంపికయ్యారని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, మాస్టర్స్ అథెంటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ విలేకరులకు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లాస్థాయిలో అథ్లెటిక్స్ ఎంపికల పోటీలను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణలత ప్రారంభించారు. ఈనెల 19 నుం చి 20 వరకు రంగారెడ్డి జిల్లాలోని ఉస్మానియా యూనివర్శిటీ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఈ ఎంపికల్లో పీడీలు సుజాత, రమేశ్, చంటితో పాటు పీఈటీలు పాల్గొన్నారు.

చేగుంట సొసైటీ చైర్మన్‌గా బోనగిరి బాగులు


బోనగిరి బాగులుకు నియామకపత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి శ్రేయ

చేగుంట, సెప్టెంబర్ 10 : చేగుంట సొసైటీ చైర్మన్‌గా బోనగిరి బాగులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహకార సంఘంలో మొత్తం 11మంది డైరెక్టర్లు ఉన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రేయకు బోనగిరి బాగులు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను కార్యాలయ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో సందీప్, వైస్ చైర్మన్ కుమ్మరి రాములు, డైరెక్టర్లు అయిత రఘురాములు, అత్కురి రాజు, యాదమ్మ, వడ్ల మోహన్, కుమార్, అరిగె సత్యనారాయణ, గుండ్ల రమేశ్, బండారి నర్సమ్మ పాల్గొన్నారు.

మెదక్ వైద్య కళాశాలకు అనుమతి

మెదక్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లాకు మంజూరైన వైద్య కళాశాలకు అనుమతి లభించినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏండ్లుగా మెదక్ జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్న వైద్య కళాశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేశారు. పలు కారణాలతో అనుమతి లభించలేదు. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాకు వచ్చిన సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జిల్లాకు మంజూరైన వైద్య కళాశాలకు అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి వైద్య కళాశాలకు అనుమతిని ఇప్పించారు. జిల్లాకు వైద్య కళాశాల మంజూరుకు కృషి చేసిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

పరిస్థితి విషమించి యువకుడి మృతి

పాపన్నపేట, సెప్టెంబర్ 10 : కరెంట్ షాక్‌తో తీవ్ర గాయాల పాలైన ఓ యువకుడు పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పొడచన్‌పల్లిలో సోమవారం రాత్రి జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ప్రభు (27) గత నెల 25న తన పొలం వద్ద స్టార్టర్ రిపేరు చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి మృతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16 K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640258899 / 9640468899. NT-331758-All

కావలెను

★ సిద్దిపేట జిల్లాలో అన్ని మండలాలకు భారత్‌పే & భారత్ సి.సి.ఎస్. సాఫ్ట్‌వేర్ సేవలు నిర్వహించడానికి యువతీ/యువకులు కావలెను. ఉచిత ట్రైనింగ్, Age: 18-50 సం||లు. సంప్ర|| 8866324466. NTK-00000

CHANGE OF NAME

★ MARALA SANJEVA REDDY. S/o. Chandra Reddy (Old Name), H.No. 2-152/2, Akkannapet Village and Mandal, Siddipet Dist., T.S-505 466. My Name was Changed as MARYALA SANJEEVA REDDY, S/o. Chandra Reddy (New Name). NTK-333454

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సీసీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ జగదీశ్వర్

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 : సీసీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని పీఆర్ ఎస్ఈ జగదీశ్వర్ సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ కార్యాలయ ప్రాంగణంలో రూ.10 లక్షల జడ్పీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, వాటర్ క్యూరింగ్ చేయించాలని ఏఈలను ఆదేశించారు. ఆయన వెంట ఈఈ నర్సింహులు, పాండురంగారెడ్డి, ఏఈలు సల్మాన్, విజయ్ ఉన్నారు.

ఆత్మహత్యలు చేసుకోవద్దు

ప్రభుత్వ కళాశాల వద్ద ఆవాస వివేకానంద విద్యార్థుల ర్యాలీ

రామాయంపేట, సెప్టెంబర్ 10 : ఆత్మహత్యల నివారణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి తెలిపారు. ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆవాస వివేకానంద విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆవాస వివేకానంద విద్యాలయం ఇన్‌చార్జి శ్రీనివాస్, బాల ప్రకాశ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ హామీని నెరవేర్చాలి

సభ్యత్వ నమోదు చేపడుతున్న తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 10 : కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తపస్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో 317 ద్వారా అన్యాయానికి గురైన బాధితులకు వెంటనే న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు రమేశ్, పెద్దశంకరంపేట, రేగోడ్ మండలాల అధ్యక్షులు రవి, గురుచరణ్‌పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ


విద్యార్థులకు నోటు బుక్కులను అందజేసిన వంజరి సంఘం నాయకులు

రామాయంపేట, సెప్టెంబర్ 10: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వంజరి సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా నోటు బుక్కులు అందజేశారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పలకలు, నోటుబుక్కులను అందజేశారు. కార్యక్రమంలో వంజరి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నవాత్ రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవాత్ నవీన్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆముద నరేశ్, నవాత్ ప్రభాకర్, ఆముద వెంకటేశ్, మహేశ్, చల్మెడ ప్రసాద్, నవాత్ ప్రసాద్, సరిదె రాజు, మనోహర్, రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

యువ న్యాయవాదికి ఉత్తమ అవార్డు


అవార్డు అందుకుంటున్న హనుమంతు

శివ్వంపేట, సెప్టెంబర్ 10 : మండల కేంద్రానికి చెందిన యువ న్యాయవాది వజ్జ హనుమంతు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ అవార్డు అందుకున్నాడు. ప్రసిద్ధి చెందిన వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 2024 సంవత్సరానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ప్రముఖ శాస్త్రసంఖ్య నిపుణులు దైవజ్ఞశర్మ ఉత్తమ న్యాయవాది అవార్డును వజ్జ హనుమంతుకు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ.. తాను చేస్తున్న సామాజిక, న్యాయ సేవలను గుర్తిస్తూ ఉత్తమ న్యాయవాది అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు.

రేపు కార్గో లాజిస్టిక్స్ వేలం

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 : టీజీ ఆర్టీసీలో కార్గో లాజిస్టిక్స్ కస్టమర్లు తీసుకెళ్లని వస్తువులను ఈ నెల 12న సాయంత్రం 3 గంటలకు మెదక్ బస్ డిపో ఆవరణలో వేలం వేస్తున్నామని డిపో మేనేజర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాట ఉమ్మడి మెదక్ జిల్లా టీజీఆర్టీసీ లాజిస్టిక్స్ ఇన్‌చార్జి సమక్షంలో నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు హాజరు కావాలన్నారు.

చీడపీడల నివారణకు ప్రత్యేక చర్యలు

రామాయంపేట, సెప్టెంబర్ 10 : చీడపీడల నివారణకు రైతులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ సూచించారు. మంగళవారం పట్టణ శివారులోని వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. వరినాటు వేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

రామాయంపేట, సెప్టెంబర్ 10 : పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ వెంకట రాజగౌడ్, ఎస్సై బాలరాజు, అన్నారు. మంగళవారం సీఐ కార్యాలయంలో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. వినాయక నిమజ్జనంతో పాటు మిలాద్‌ఉన్‌నబీ పండుగలను కులమతాలకతీతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. సమావేశంలో ఎస్కే హైమద్, ఖదీర్ ఉన్నారు.

చల్మెడను సందర్శించిన డీఎల్‌పీవో

నిజాంపేట, సెప్టెంబర్ 10 : మండల పరిధిలోని చల్మెడ గ్రామాన్ని మెదక్ డీఎల్‌పీవో సురేశ్‌బాబు మంగళవారం సందర్శించారు. గ్రామంలోని పల్లెప్రకృతి వనం, డంపింగ్ యార్డు, వైకుంఠధామం, నర్సరీ, ఆరోగ్య ఉప కేంద్రంతో పాటు గ్రామంలోని జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, సిబ్బం ది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 10 : విద్యార్థులు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ లింగ నిపుణురాళ్లు నాగమణి, కవితలు అన్నారు. మంగళవారం మండల పరిధి సూరారంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలను సాధికారిత కేంద్రం సభ్యులతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం సాయిరెడ్డిచ రమేశ్, మనిశ్‌రెడ్డి లక్ష్మీనారాయణ జయశ్రీ,రవి తదితరులు పాల్గొన్నారు.

రేపు స్పాట్ కౌన్సెలింగ్

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 12 స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ (చార్మినార్ జోన్) అధికారిణి నిర్మల తెలిపారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం 12న ఇస్నాపూర్ పాఠశాలలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. వీజీ సెట్, బీఎల్వీ రాసిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు.

హైకోర్టు తీర్పును అమలు చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 : బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ నాన్చుడు దోరణిగా వ్యవహరిస్తున్నారని పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ల అంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనర్హత పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఇప్పటికైనా స్పీకర్ తమ నిర్ణయాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపుల విషయమై హైకోర్టు తీర్పు హర్షణీయమన్నారు.

రేషన్‌కార్డు లేని రైతులు దరఖాస్తు చేసుకోవాలి

మెదక్ రూరల్, సెప్టెంబర్ 10 : రూ 2లక్షల్లోపు పంట రుణం ఉండి రేషన్ కార్డు లేక రుణమాఫీ పొందని రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏవో శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్‌కార్డు లేని రైతులు ఏఈవోలను కలిస్తే ప్రత్యేక యాప్‌లోనమోదు చేస్తారని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో 2024–26 విద్యా సంవత్సరానికి ఆయా కోర్సుల్లో ఖాళీగా ఉన్న ప్రవేశాలకు ఈ నెల 11 నుంచి 20వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు https///ititelangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఏఈవోలుగా బాధ్యతల స్వీకరణ

మెదక్ రూరల్, సెప్టెంబర్ 10 : మండల పరిధిలోని పాతూరు క్లస్టర్‌కు సవంత్రి, ర్యాలమడుగు క్లస్టర్‌కు తేజస్విని వ్యవసాయ విస్తరణ అధికారులుగా మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అక్కడ పనిచేసిన శేఖర్, శంకరంపేట్ ఆర్ మండలానికి, సందీప్ రామాయం పేట మండలానికి బదిలీ అయ్యారు.

నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నిజాంపేట, సెప్టెంబర్ 10 : మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంగళవారం నిజాంపేటలోని మల్కచెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింహులు, పోలీస్ సిబ్బంది రజాక్ తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇండ్ల పరిశీలన

నందగోకుల్‌లో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్ఐ గంగాధర్‌గౌడ్

నిజాంపేట, సెప్టెంబర్ 10 : మండల పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండటంతో పాటు నివాసముంటున్న ఇండ్లు కూలిపోయాయి. నందగోకుల్ గ్రామంలో వర్షానికి కూలిన మూడు ఇండ్లను ఆర్ఐ గంగాధర్‌గౌడ్ మంగళవారం పరిశీలించారు. నష్టం వివరాలు ఉన్నతాధికారులకు పంపించి పరిహారం అందించే దిశగా కృషి చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 10 : పట్టణంలో బుధవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ జావెద్ ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్తంభాల మార్పు, విద్యుత్ తీగల మరమ్మతుల దృష్ట్యా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. పట్టణంలోని జేఎన్‌రోడ్డు, పెద్దబజార్, మార్కెట్ ఏరియా, ముత్యాలమ్మ ఆలయం, భారహిమామ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD
OS No. 998 of 2022
BETWEEN :
M/s. ICICI Bank Limited ...Plaintiff
And
BANOTH CHANDAR ...Defendant
To,
BANOTH CHANDAR,
S/o. Banoth Gopal, H. No 4- 59, Durgya Tanda, Ibrahimbad Narsapur, Medak Dist.
Please take Notice that the above OS No. 998 of 2022 is stand posted to 01.10.2024 at 10:30 AM for your appearance. You are hereby directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. If you fail to appear, then the matter will be heard in your absence.
(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
Advocate
Hyderabad
05.09.2024